# ప్రతిపక్షాల కుయుక్తులను తిప్పికొట్టాలి

- బీఆర్ఎస్ చేస్తున్న మేలు ప్రజలకు విడమరచి చెప్పాలి
- పార్టీ శ్రేణులందరినీ కాపాడుకుంటా..
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- రాయపర్తి మండల ముఖ్య నాయకులకు దిశానిర్దేశం
- బీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీల కార్యకర్తలు


పానిష్ తండా కాంగ్రెస్ నాయకులకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పర్వతగిరి, అక్టోబర్ 18: ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను ప్రజలు తిప్పి కొట్టేలా బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలను చైతన్యం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తన స్వగృహంలో రాయపర్తి మండలం మైలారం, పెర్కవేడు, కొత్తూరు, బంధన్‌పల్లి, కొండాపురం, గట్టికల్, పానీష్ తండా, గణేశ్‌కుంట తండా, కొండూరు, తిర్మలాయపల్లి, గన్నారం గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. అనంతరం పార్టీ శ్రేణులు, పార్టీ ముఖ్య నాయకు లతో వేర్వేరుగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలను కార్యక ర్తలు మండల ప్రజలకు విడమరిచి చెబుతూ చైతన్యం చేయాలని సూచించారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ముఖ్య నేతలంతా సమన్వయంతో పని చేయాల్సిందిగా కోరారు. ప్రజా సంక్షేమం, ప్రజాసమస్యలను ఏనాడూప ట్టించుకోని ప్రతిపక్షాలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పా లని కోరారు. పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేసే కార్యకర్తలు, నాయకులందరికీ భవిష్యత్తులో ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్ చార్జి గుడిపూడి గోపాల్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ్మానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, పూస మధు, చిన్నాల తారాశ్రీ రాజ బాబు, బండి అనూషారాజబాబు, ఆకుల సమ్మయ్య, కందికట్ల స్వామి, కందికట్ల రాధమ్మ రాజయ్య, దొమ్మాటి సుభాష్, భూక్యా దీప్లానాయక్, అడ్డాల నాగేశ్వర్‌రావు, రమేశ్, చెవ్వ సంపత్, కోదాటి దయాకర్‌రావు, గుగులోత్ జాజునాయక్, గుడిపూడి సత్యనారాయణరావు, ఎనగం దుల యాకనారాయణ, తేరాల యాకయ్య, చిన్నాల వన జాలక్ష్మీనారాయణ, శ్రీనివాస్, చెవ్వ కాశీనాథం, భూక్యా భద్రూనాయక్, మచ్చ సత్యం, కర్ర సరిత రవీందర్‌రెడ్డి, చిర్ర ఉపేంద్ర, దేశబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.


బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు, టీఎన్జీవోస్ నేతలు

## టీఎన్జీవోస్ బతుకమ్మ సంబురాలు

హనుమకొండ, అక్టోబర్ 18: హనుమకొండ జిల్లా టీఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. బుధవారం హనుమకొండ అలంకార్ జంక్షన్ వద్ద ఉన్న టీఎన్జీవో భవన్‌లో జరిగిన ఈ సంబురాలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడారు. మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. మహిళలు భక్తితో పూలలను పూజించే పండుగని చెప్పారు. ఏటా కలెక్టరేట్‌లో పెద్ద ఎత్తున జరుపుకొనే వారమని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టీఎన్జీవో భవన్‌లో జరుపుతున్నట్లు పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చిన వారికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. బతుకమ్మ వేడుకలకు విచ్చేసిన మహిళా సోదరీమణులందరికీ ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అత్యుత్తమ బతకమ్మలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికిల రాజేశ్, కేంద్ర సంఘ నాయకులు శ్యామసుందర్, మొయిస్, లక్ష్మీప్రసాద్, పావని, శ్రీలత, రజిత, సునీత, రాజ్యలక్ష్మి, శిరీష, రాజమణి, పద్మ, శాలిని, రమ, లక్ష్మి, రాజేశ్‌ఖన్నా, రాజమౌళి, శ్రీనివాస్, సలీం, సురేష్, రాజీవ్, ప్రణయ్, పైడి రాజు పాల్గొన్నారు.

# మూడో దఫా.. బీఆర్ఎస్ పక్కా..

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే అరూరి రమేశ్
- హసన్‌పర్తిలో ముఖ్య నాయకులతో సమావేశం
- ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో 80 మంది బీజేపీ కార్యకర్తల చేరిక

హసన్‌పర్తి, అక్టోబర్ 18: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుకెళ్లాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. ఎర్రగట్టుగుట్ట లోని కేఎల్ఎన్ ఫంక్షన్‌హాలో గ్రేటర్ 1, 2, 65 డివిజన్ల సమ న్వయ కమిటీ సభ్యులు, బూత్ ఇన్‌చార్జిలు, పార్టీ ముఖ్య కార్య కర్తలతో ఎమ్మెల్యే బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడ పకు వెళ్లి వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. అభివృద్ధి వైపే వర్ధన్న పేట నియోజకవర్గ ప్రజలు ఉంటారని, మరోసారి లక్ష మెజా రితో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేటర్ గుగులోత్ దివ్యారాణీ రాజునా యక్, డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్ జంగ కుమార్‌యాదవ్, ఏరుకొండ శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్‌లు మెరుగు రాజేశ్‌గౌడ్, చల్లా గోపాల్‌రెడ్డి, నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు దోమల శ్రీనివాస్, నద్దునూరి యువరాజు, కుమార్‌యాదవ్, చింతం శ్రీనావాస్, సూర ప్రమోద్, నాగరాజు, సాగర్, సమన్వయ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

వర్ధన్నపేట/నయీంనగర్: సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యాని ఫెస్టో ప్రకటించిన తర్వాత పెద్ద సంఖ్యలో యువత బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మండలంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన యువకులు, హనుకొండ మండలం తిమ్మాపూర్‌కు చెందిన బీజేపీ యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రమేశ్ పార్టీ కండువాను కప్పి స్వాగతించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లుగా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సేవ లందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా సీఎం కేసీఆర్, మంత్రుల సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, విలీన గ్రామాలను ఎంతగానో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తిమ్మాపూర్‌కు చెందిన సుమారు 80 మంది బీజేపీకి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రానున్న రోజుల్లో యువ తకు ఉపాధి అవకాశాలను కల్పించేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతందని అన్నారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీ టీసీ మార్గం బిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమా రస్వామి పాల్గొన్నారు. ఐనవోలు మండలం కొండపర్తికి చెందిన కాంగ్రెస్ నుంచి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే అరూరి వీరికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ రాజమణి బెన్షన్, సుధీర్, సత్తిరెడ్డి, శ్యామ్, అరుణ్ పాల్గొన్నారు. కాగా, దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ 55, 56వ డివిజన్ సత్యసాయి కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, దేవరాజ్, గణేశ్ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు.


ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్


సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

# ఎల్లప్పుడూ ప్రజా సేవకుడినే..

### ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నయీంనగర్, అక్టోబర్ 18: వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ప్రజల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న సేవకుడినని చీఫ్ విప్, పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 52వ డివిజన్ రాంనగర్ పరిధిలో శుక్రవారం రాత్రి ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి తెలం గాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మహిళలు, పార్టీ శ్రేణులు ఆయనకు తిలకం దిద్ది మంగళహారతులు, డప్పుచప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో అన్ని వర్గాలకు అండగా నిలిచిందన్నారు. అన్ని కులాలకు, మతా లకు సముచిత స్థానమిస్తూ పండుగలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి ఐదేళ్లలో రూ.5కోట్ల నిధులు రాకపోయేనని, నేడు తెలంగాణ పాలనలో నియోజ కవర్గంలోని ఒక్కో నియోజకవర్గంలోని ఒక్కో డివిజన్‌కు రూ.20 కోట్ల నుంచి రూ.30కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని వివరించారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైయిన్లను నిర్మించడం, కమ్యూనిటీ హాళ్లను, పార్కులను అభివృద్ధి చేశా మని తెలిపారు. 70 ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీలు ప్రజ లను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. తెలంగాణ ఉద్య మాన్ని అణచివేసిన కాంగ్రెస్, రాష్ట్ర అభివృద్ధిని నిత్యం అడ్డు కుంటున్న బీజేపీలకు ప్రజలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. నిత్యం ప్రజల్లో తనను ఆశీర్వదించారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సుగుణాకర్‌రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, డివిజన్ ఇన్‌చార్జి వీరేందర్ పాల్గొన్నారు.

### కార్మికులతో విడదీయని బంధం : చీఫ్ విప్

కార్మికులకు తనకు విడదీయని బంధం ఉందని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ రాంనగర్ లోని నిత్యా బాంక్వెట్‌హాల్‌లో కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతి థిగా హజరై మాట్లాడారు. కార్మిక సంఘాలు, కార్మికులతో తన కుటుంబానికి ఎన్నో ఏండ్ల అనుబంధమని, తాను కార్మి కుడిగానే భావిస్తానని చెప్పారు. కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. అనంతరం ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడారు. కార్మికుల పక్షపాతి దాస్యం విన య్‌భాస్కర్ అని, తమ ఇంటి సభ్యుడని, వృత్తి పనిలో సమస్య దగ్గరి నుంచి చదువులు, వైద్యం, జీతం, ఉద్యోగ భద్రత, ప్రభుత్వం నుంచి కార్మికులకు వచ్చే లబ్ధి వరకు అన్నింటా అండగా నిలిచారని కొనియాడారు. ఎన్నికల్లో తమ మద్దతు వందశాతం ఆయనకు ఉంటుందని, భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, ఏకగ్రీవ తీర్మానాన్ని ఆయ నకు అందజేశారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్‌రా జ్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.